VICTORY

విక్టరీ

# గోదా దేవి

## (ధనుర్మాస వ్రత పాశురమాల)




సంకలనం : అంగత వరప్రసాదరావు

# విషయసూచిక


1. మనవి ........................................................ 7
2. గోదాదేవి వృత్తాంతము ........................................ 9
3. ధనుర్మాస వ్రత విధానము (తిరుప్పావై పారాయణ వ్రత విధానము)....... 11
4. తిరుప్పావై విశిష్టత ........................................ 13
5. మేలుకొలుపు .................................................. 23
6. శ్రీకృష్ణాష్టోత్తర శతనామ స్తోత్రమ్.................................. 26
7. శ్రీ గోదాష్టోత్తర శతనామ స్తోత్రమ్ .................................. 28
8. సేవాకాలము .................................................. 31
9. తిరుప్పళ్ళియెఴ్చుచ్చి ............................................ 32
10. తిరప్పళ్ళియెఴ్చుచ్చి పాశురములు .................................. 32
11. తిరుప్పావై తనియనులు ........................................ 36
12. తిరుప్పావై .................................................. 36
13. శ్రీరంగనాథ స్తోత్రము .......................................... 46
14. శ్రీ గోదా చతుఃశ్లోకీ........................................... 47
15. గోదా మంగళమ్.................................................. 48
16. మంగళాశాసనక్రమము .............................................. 48
17. శాత్తుముఱై .................................................. 50
18. ఆండాళ్ వాఝ్షి తిరునామమ్ ...................................... 51
19. శ్రీ లక్ష్మీ అష్టోత్తర శతనామ స్తోత్రమ్ .................................. 53
20. శ్రీ విష్ణు సహస్రనామ స్తోత్రమ్ .................................. 56
21. శ్రీ వెంకటేశ్వర సహస్రనామ స్తోత్రమ్ .............................. 72
22. అథ శ్రీ వేంకటేశ్వర సహస్రమాన స్తోత్ర ప్రారంభః..................... 73
23. సేవాకాలంలోని శ్లోకాలకు భావం ...................................... 89
24. తిరుప్పళి యెఝ్చుచ్చి తనియన్‌ల భావం .............................. 90
25. తిరుప్పళి యెఝ్చుచ్చి పాశుర అర్ధతాత్పర్యాలు........................ 91
26. తిరుప్పావ్ తనియన్‌లు అర్ధతాత్పర్యాలు.............................. 100
27. తిరుప్పావ్ పాశురముల అర్ధతాత్పర్యాలు ............................ 101
28. శాత్తుముఱై తరువాత వున్న మంగళశాసన పాశురాలకు భావం ......... 142

# గోదాదేవి వృత్తాంతము

పూర్వం పాండ్యదేశంగా పిలవబడిన నేటి తమిళనాడులో పుత్తూరు అనే ఊరుని విల్లి, కండుడు అనే అన్నదమ్ములు పాలిస్తుండేవారు. ఓనాడు వారు అడవికి వేటకి వెళ్ళగా అక్కడ తమ్ముడైన కండుడు పులినోటబడి ప్రాణం విడిచాడు. అది చూసి మూర్ఛిల్లిన విల్లికి దేవాధిదేవుడైన శ్రీహరి కలలో కనపడి, తాను పూర్వం వరాహమూర్తియై హిరణ్యాక్షుణ్ణి సంహరించిన పిమ్మట ఋషిపుంగవుల కోర్కెమేరకు ఇక్కడికి సమీపంలోనే వటపత్రశాయి అనే అర్చారూపాన అవతరించానని, తనకు గుడి కట్టించినచో నీ తమ్ముడు బ్రతుకుతాడని ఆనతిచ్చి అదృశ్యమవుతాడు. ఉలిక్కిపడి లేచిన విల్లి తన తమ్ముడు బ్రతికి ఉండటం చూసి ఆనందించి స్వామివారి అర్చారూపాన్ని కనుగొని గుడి కట్టించి, అన్ని ఉత్సవాలు జరిపించాడు. నాటినుండి ఆ దివ్యక్షేత్రం అతని పేరుతో శ్రీ విల్లిపుత్తూరుగా వినుతికెక్కింది.

ఆ గ్రామములోనే విష్ణుచిత్తులు అనే పరమ భాగవతోత్తముడు స్వామి వారికి నిత్యం పుష్పమాలికలు, తులసిమాలలు కైంకర్యం చేస్తూ వుండేవారు. అందుకోసం ఓ సుందరమైన తులసివనం ఏర్పాటు చేసుకున్నాడు. ఈ భక్తునికి ఓ శుభసమయాన ఆ తులసీవనంలో దివ్యకాంతులు వెదజల్లుతూ ఓ శిశువు కనిపించింది. బ్రహ్మానంద భరితుడైన విష్ణుచిత్తుడు ఆ పాపను చేతుల్లోకి తీసుకుని కోదై (అంటే పూమాల అని అర్థం) అని, ఎన్నై ఆండాళ్ (నన్నేలుటకు అవతరించావా తల్లీ) అనటం వల్ల ఆవిడకు ఆండాళ్ అనే పేరు స్థిరపడింది. కోదై అన్నా, ఆండాళ్ అన్నా ఆవిడయే మన గోదాదేవి.

పరమభాగవతోత్తముడైన తండ్రి పెంపకంలో గోదా ఓ చక్కని భక్తి, జ్ఞాన సంపన్నురాలై, తండ్రి చేయు మాలాకైంకర్యవృత్తిలో చేదోడువాదోడుగా వుండేది. విష్ణుచిత్తులవారు స్వామి కైంకర్యం నిమిత్తం మాలలు తయారుచేసి, తన నిత్యానుష్ఠానంలో నిమగ్నమైవున్న సమయాన తండ్రి చూడకుండా ఆ మాలలను తాను ధరించి మురిసిపోతుండేది. ఇది ఓనాడు తండ్రి కంటబడి, ఈ దైవాపచారం తగునా తల్లీ అంటూ మందలించి, ఆ దండలను స్వామి వారికి సమర్పించకుండా విచారంగా పడుకున్నాడు.

నాటిరాత్రి స్వామి విష్ణుచిత్తులవారి కలలో కనబడి విష్ణుచిత్తా! నీ కుమార్తె ధరించిన మాలలే నాకు ఎంతో ఇష్టం. వాటినే నాకు సమర్పించవలసిందిగా ఆనతిచ్చి అదృశ్యమయ్యాడు. మరునాడు గోదా ధరించి, విడిచిన పూమాలలను స్వామివారికి అలంకరించ

టంలో స్వామి మరింత శోభాయమానంగా వెలుగొందాడు. ఇలా తాను ధరించి, విడచిన మాలను స్వామివారికి సమర్పించగలిగిన గోదా అమ్మవారికి నాటినుండి శూడికొడుత్త నాచ్చియార్ అనే పేరు ద్రవిడంలో, ఆముక్తమాల్యద అనే పేరు సంస్కృతంలో స్థిరపడి పోయింది.

చిన్ననాటినుండి కృష్ణ భక్తిపరాయణురాలైన గోదాదేవి యుక్తవయస్సు వచ్చేనాటికి మధురభక్తి సమన్వితయై తండ్రిగారు తగినవరునికై అన్వేషించడం చూసి, తాను సాక్షాత్తు శ్రీకృష్ణస్వరూపమైన ఆ రంగనాథుని తప్ప, మానవమాత్రులనెవ్వరినీ వివాహమాడనని చెప్తుంది. కానీ అర్చారూపంలో వున్న విగ్రహ రూపధారిని వివాహమాడటమెలా? గతంలో ఈ విధంగా ఎవరైనా భగవంతుని పొందినారా అని యోచింపగా, ద్వాపరయుగంలో గోపికలు కాత్యాయిని వ్రతమాచరించి, శ్రీకృష్ణ సంశ్లేషణాభావం చేత స్వామిని పొందినట్లు తెలుసుకున్నది.

నాటినుండి తానుంటున్న విల్లిపుత్తూరునే వ్రేపల్లెగా ఎంచుకుని వటపత్రశాయినే శ్రీకృష్ణునిగా భావించి కృష్ణసంశ్లేషణ భావావేశంతో ద్వాపరయుగంలోని గోపికలు ఆచరించి నట్లు తాను కూడ వ్రతమాచరించి ఆ కృష్ణపరమాత్మ రూపమైన రంగనాథుని పొందు తుంది. అందుకు మార్గళి లేక ధనుర్మాసాన్నే శుభసమయంగా ఎంచుకుని ఈ వ్రతం చేస్తుంది. దానినే ధనుర్మాసవ్రతం, స్నానవ్రతం, శ్రీ వ్రతం లేదా సిరినోము అంటారు. ఈ వ్రతానుష్ఠానం అంతా స్వామివారికి రోజుకొక పాశురం రూపేణా విన్నవించుకుంటుంది.

ఇలా స్వామివారికి తాను ధరించిన పూమాలను, రచించిన పాశుర మాలను సమర్పించిన గోదాదేవిని చూసి మురిసిన ఆ శ్రీరంగనాథుడు ఆలయ ధర్మకర్తకు దర్శన మిచ్చి ఆయన ద్వారా విష్ణుచిత్తులవారికి కబురంపి గోదాదేవిని శ్రీరంగమునకు రప్పించి రంగరంగవైభోగంగా వివాహం చేసుకుని తనలో ఐక్యం చేసుకున్నాడు. ఆ విధంగా భూమాత అంశతో అయోనిజమై అవతరించిన గోదాదేవి తన తిరుప్పావై అనే దివ్య ప్రబంధం ద్వారా జీవాత్మ, పరమాత్మ వేరు కాదు. ఒక్కటే అని, జీవాత్మ పరమాత్మలో లయం కావటమే పరమానందం అని లోకానికి చాటి శ్రీరంగనాథుని అర్చారూపంలో అంతర్హిత మవుతుంది. అలా భగవత్సంశ్లేషభావంతో పరమాత్మను పొందిన గోదాదేవి తన దివ్యనామంలోనే ఎన్నో అర్థాలు నింపుకున్నది. ఆ విశేషార్థాలు చూద్దాం.

'గో' అంటే దిక్కు, సరస్వతి, వాక్కు, రత్నం, భూమి, పరువు, నేత్రం, లక్ష్యం, సర్పం అనే అర్థాలున్నాయి. అంటే 'గోదా' దేవి తనను ఆశ్రయించిన వారికి దిక్కై, పాడి,

# శ్రీకృష్ణాష్టోత్తర శతనామస్తోత్రమ్



పుంజీభూతం ప్రేమగోపాంగనానాం
మూర్తీభూతం భాగధేయం యధూనామ్ ।
ఏకీభూతం గుప్తవిత్తం శ్రుతీనాం
శ్యామీభూతం బ్రహ్మ మే సన్నిధత్తామ్ ॥

శ్రీకృష్ణః కమలనాథో వాసుదేవః సనాతనః ।
వసుదేవాత్మజః పుణ్యో లీలామానుషవిగ్రహః ॥ 1

శ్రీవత్స కౌస్తుభధరో యశోదావత్సలో హరిః ।
చతుర్భుజాత్తచక్రాసి గదాశఙ్ఖాద్యుదాయుధః ॥ 2

దేవకీనందనః శ్రీశో నందగోపప్రియాత్మజః ।
యమునావేగ సంహారి బలభద్ర ప్రియాత్మజః ॥ 3

పూతనా జీవితహరః శకటాసుర భంజనః ।
నందవ్రజ జనానందీ సచ్చిదానందవిగ్రహః ॥ 4

నవనీతవిలిప్తాంగో నవనీతనటో ఽనఘః ।
నవనీతనవాహారో ముచికుంద ప్రసాదకః ॥ 5

షోడశస్త్రీసహస్రేశః త్రిభంగీ మధురాకృతిః ।
శుకవాగమృతాబ్ధీందుః గోవిందో యోగినాంపతిః ॥ 6

వత్సవాటచరో ఽనంతో ధేనుకాసురభంజనః ।
తృణీకృత తృణావర్తో యమళార్జున భంజనః ॥ 7

ఉత్తాలతాలభేత్తా చ తమాలశ్యామలాకృతిః ।
గోపగోపీశ్వరో యోగీ కోటిసూర్య సమప్రభః ॥ 8

ఇలాపతిః పరంజ్యోతిః యాదవేంద్రో యదూద్వహః ।
వనమాలీ పీతవాసాః పారిజాతాపహారకః ॥ 9

గోవర్ధనాచలోద్ధర్తా గోపాలః సర్వపాలకః ।
అజో నిరంజనః కామజనకః కంజలోచనః ॥ 10

మధుహా మధురానాథో ద్వారకానాయకో బలీ ।
బృందావనాంతసంచారీ తులసీదామభూషణః ॥ 11

శ్యమంతకమణేర్హర్తా నరనారాయణాకృతిః ।
కుబ్జాకృష్ణాంబరధరో మాయీ పరమపూరుషః ॥ 12

ముష్టికాసుర చాణూర మల్లయుద్ధ విశారదః ।
సంసారవైరీ కంసారిః మురారి ర్నరకాంతకః ॥ 13

అనాదిబ్రహ్మచారీ చ కృష్ణావ్యసనకర్శకః ।
శిశుపాల శిరశ్ఛేత్తా దుర్యోధన కులాంతకః ॥ 14

విదురాక్రూరవరదో విశ్వరూపప్రదర్శకః
సత్యవాక్ సత్యసంకల్పః సత్యభామారతో జయీ ॥ 15

సుభద్రాపూర్వజో విష్ణుః భీష్మముక్తి ప్రదాయకః ।
జగద్గురుర్జగన్నాథో వేణునాద విశారదః ॥ 16

వృషభాసుర విధ్వంసీ బాణాసుర కరాంతకః ।
యుధిష్ఠిర ప్రతిష్ఠాతా బర్హి బర్హావతంసకః ॥ 17

పార్థసారథి రవ్యక్తో గీతామృత మహోదధిః ।
కాళీయ ఫణిమాణిక్య రంజిత శ్రీపదాంబుజః ॥ 18

దామోదరో యజ్ఞభోక్తా దానవేంద్ర వినాశకః ।
నారాయణః పరంబ్రహ్మ పన్నగాశన వాహనః ॥ 19

జలక్రీడాసమాసక్త గోపీవస్త్రాపహారకః ।
పుణ్యశ్లోక స్తీర్థపాదో వేదవేద్యో దయానిధిః ॥ 20



# శ్రీ రంగనాథ స్తోత్రము

*(శ్రీపరాశర భట్టర్‌వారు ప్రసాదించినది)*

శ్రీపరాశర భట్టార్యః శ్రీరంగేశ పురోహితః ।
శ్రీవత్సాంక సుతః శ్రీమాన్ శ్రేయసే మేఽస్తు భూయసే ॥

సప్త ప్రాకారమధ్యే సరసిజ ముకుళోద్భాసమానే విమానే
కావేరీ మధ్యదేశే మృదుతల ఫణిరాట్ భోగ పర్యంక భాగే!
నిద్రాముద్రాభిరామం కటినికట శిరః పార్శ్వ విన్యస్త హస్తం
పద్మాధాత్రీ కరాభ్యాం పరిచిత చరణం రంగరాజం భజేఽహమ్

కస్తూరీ కలితోర్ధ్వపుండ్ర తిలకం కర్ణాంత లోలేక్షణం
ముగ్ధస్మేర మనోహరాధర దళం ముక్తా కిరీటోజ్జ్వలమ్ ।
పశ్యన్మానస పశ్యతోహరరుచం పర్యాయ పంకేరుహం
శ్రీరంగాధిపతేః కదాను వదనం సేవేయ భూయోఽప్యహమ్

కదాఽహం కావేరీతట పరిసరే రంగనగరే
శయానం భోగీంద్రే శతమఖమణి శ్యామలరుచిమ్ !
ఉపాసీనః క్రోశన్ మధుమథన ! నారాయణ ! హరే !
మురారే ! గోవిన్దే త్యనిశ మనునేష్యామి దివసాన్ ॥

కదాఽహం కావేరీ విమలసలిలే వీతకలుషో
భవేయం తత్తీరే శ్రమముషి వసేయం ఘనవనే ।
కదా వా తత్పుణ్యే మహతి పులినే మంగళగుణం
భజేయం రంగేశం కమలనయనం శేషశయనమ్ ॥

పూగికంఠద్వయన సరసస్నిగ్ధ నీరోపకంఠాం
అవిర్మోద స్తిమిత శకునానూదిత బ్రహ్మ ఘోషామ్ ।
మార్గేమార్గే పథికనివహైః ఉంచ్యమానాపవర్గాం
పశ్యేయం తాం పునరపి పురీం శ్రీమతీం రంగధామ్నః ॥

న జాతు పీతామృత మూర్ఛితానాం
నాకౌకసాం నన్దనవాటికాసు ।
రంగేశ్వర ! త్వత్పుర మాశ్రితానాం
రథ్యాశునా మన్యతమో భవేయమ్ ॥

శ్రీరంగం కరిశైల మంజనగిరిం తార్క్ష్యాద్రి సింహాచలౌ
శ్రీకూర్మం పురుషోత్తమం చ బదరీనారాయణం నైమిశమ్
శ్రీమద్ద్వారవతీ ప్రయాగ మధురాయోధ్యాగయా పుష్కరం
సాలగ్రామగిరిం నిషేవ్య రమతే రామానుజోఽయం మునిః

అసన్నికృష్టస్య నికృష్టజన్తోః మిథ్యాపవాదేన కరోషి శాన్తిమ్
తతో నికృష్టే మయి సన్నికృష్టే కాం నిష్కృతిం రంగపతే । కరోషి॥

శ్రీపరాశర భట్టార్యః శ్రీరంగేశపురోహితః
శ్రీవత్సాంక సుతః శ్రీమాన్ శ్రేయసే మేఽస్తు భూయసే ॥

*(ఇతి శ్రీరఙ్గనాథస్తోత్రమ్ సంపూర్ణమ్)*

# శ్రీగోదా చతుఃశ్లోకీ

నిత్యా భూషా నిగమశిరసాం నిస్సమోత్తుంగవార్తా
కాంతో యస్యాః కచవిలులితైః కాముకో మాల్యరత్నైః
సూక్త్యా యస్యాః శ్రుతి సుభగయా సుప్రభాతా ధరిత్రీ
సైషా దేవీ సకలజననీ సించతాం మా మపాంగైః । 1

మాతా చేత్తులసీ పితా యది తవ శ్రీవిష్ణుచిత్తో మహాన్
భ్రాతా చే ద్యతి శేఖరః ప్రియతమః శ్రీరంగధామా యది
జ్ఞాతార స్తనయాః త్వదుక్తి సరస స్తన్యేన సంవర్ధితాః
గోదాదేవి ! కథం త్వ మన్యసులభా సాధారణా శ్రీరసి ॥ 2

కల్పాదౌ హరిణా స్వయం జనహితం దృష్టేన సర్వాత్మనాం
ప్రోక్తం స్వస్య చ కీర్తనం ప్రపదనం స్వస్మై ప్రసూనార్పణం



# శ్రీ విష్ణుసహస్రనామస్తోత్రము

**పూర్వపీఠిక**

శుక్లాంబరధరం విష్ణుం శశివర్ణం చతుర్భుజమ్ ।
ప్రసన్నవదనం ధ్యాయేత్ సర్వవిఘ్నోపశాంతయే॥

యస్య ద్విరద వక్త్రాద్యాః పారిషద్యాః పరశ్శతమ్ ।
విఘ్నం విఘ్నన్తి సతతం విష్వక్సేనం తమాశ్రయే ॥

వ్యాసం వశిష్టనప్తారం శక్తేః పౌత్రమకల్మషమ్ ।
పరాశరాత్మజం వందే శుకతాతం తపోనిధిమ్ ॥

వ్యాసాయ విష్ణురూపాయ వ్యాసరూపాయ విష్ణవే ।
నమో వై బ్రహ్మనిధయే వాసిష్ఠాయ నమో నమః ॥

అవికారాయ శుద్ధాయ నిత్యాయ పరమాత్మనే ।
సదైకరూప రూపాయ విష్ణవే సర్వజిష్ణవే ॥

యస్య స్మరణమాత్రేణ జన్మసంసార బంధనాత్ ।
విముచ్యతే నమస్తస్మై విష్ణవే ప్రభవిష్ణవే ॥

*॥ ఓం నమో విష్ణవే ప్రభవిష్ణవే ॥*

**వైశంపాయన ఉవాచ**

శ్రుత్వా ధర్మా నశేషేణ పావనాని చ సర్వశః ।
యుధిష్ఠిరః శాన్తనవం పునరే వాభ్యభాషత ॥

**యుధిష్ఠిర ఉవాచ**

కి మేకం దైవతం లోకే కింవా౽ప్యేకం పరాయణమ్ ।
స్తువంతః కం క మర్చంతః ప్రాప్నుయుః మానవా శ్శుభమ్ ॥ 8

కో ధర్మ స్సర్వధర్మాణాం భవతః పరమో మతః ।
కిం జపన్ ముచ్యతే జన్తుః జన్మ సంసార బంధనాత్ । 9

**శ్రీ భీష్మ ఉవాచ**

జగత్ ప్రభుం దేవదేవం అనన్తం పురుషోత్తమమ్ ।
స్తువన్ నామసహస్రేణ పురుషః సతతోత్థితః ॥ 10

తమేవ చార్చయ న్నిత్యం భక్త్యా పురుష మవ్యయమ్ ।
ధ్యాయన్ స్తువన్ నమస్యంశ్చ యజమాన స్తమేవ చ ॥ 11

అనాది నిధనం విష్ణుం సర్వలోక మహేశ్వరమ్ ।
లోకాధ్యక్షం స్తువ న్నిత్యం సర్వదుఃఖాతిగో భవేత్ ॥ 12

బ్రహ్మణ్యం సర్వధర్మజ్ఞం లోకానాం కీర్తి వర్ధనమ్ ।
లోకనాథం మహద్భూతం సర్వభూత భవోద్భవమ్ ॥ 13

ఏష మే సర్వధర్మాణాం ధర్మోఽ ధికతమో మతః ।
యద్భక్త్యా పుణ్డరీకాక్షం స్తవై రర్చే న్నర స్సదా ॥ 14

పరమం యోఽ మహత్తేజః పరమం యో మహత్తపః ।
పరమం యో మహద్బ్రహ్మ పరమం యః పరాయణమ్ ॥ 15

పవిత్రాణాం పవిత్రం యో మంగళానాం చ మంగళమ్ ।
దైవతం దేవతానాం చ భూతానాం యోఽ వ్యయః పితా ॥ 16

యత స్సర్వాణి భూతాని భవంత్యాది యుగాగమే ।
యస్మింశ్చ ప్రళయం యాంతి పునరేవ యుగక్షయే ॥ 17

తస్య లోక ప్రధానస్య జగన్నాథస్య భూపతే ।
విష్ణో ర్నామసహస్రం మే శృణు పాపభయాపహమ్ ॥ 18

యాని నామాని గౌణాని విఖ్యాతాని మహాత్మనః ।
ఋషిభిః పరిగీతాని తాని వక్ష్యామి భూతయే ॥ 19

విష్ణో ర్నామసహస్రస్య వేదవ్యాసో మహా నృషిః ।
ఛన్దోఽ నుష్టుప్ తథా దేవో భగవాన్ దేవకీసుతః ॥ 20

అమృతాం శూద్భవో బీజం శక్తి ర్దేవకి నందనః ।
త్రిసామా హృదయం తస్య శాంత్యర్థే వినియుజ్యతే ॥ 21

# శ్రీ వేంకటేశ్వర సహస్రనామ స్తోత్రమ్

**వశిష్ఠ ఉవాచ :**

భగవన్ కైశ్చ విధిభిర్నామభి ర్వేంకటేశ్వరం
పూజయామాస తం దేవం బ్రహ్మేతు కమలై శ్శుభైః ॥ 1

పృచ్ఛామి తాని నామాని గుణ యోగపరాణి కిమ్
ముఖ్యవృత్తీని కిం బ్రూహి లక్షకాణ్యథవా హరేః॥ 2

**నారద ఉవాచ :**

నామాన్యనంతాని హరే ర్గుణయోగాని కానిచిత్
ముఖ్యవృత్తీని చాన్యాని లక్షకా ణ్యపరాణి చ॥ 3

పరమార్థైస్సర్వశబ్దై రేకోజ్ఞేయః పరఃపుమాన్
ఆది మధ్యాంత రహిత స్త్వవ్యక్తోఽనంతరూపభృత్॥ 4

చంద్రార్క వహ్నివాయ్వాది గ్రహర్క్షాణి నభోదిశః
అన్వయ వ్యతిరేకాభ్యాం సన్తి నోసన్తి యన్మతే॥ 5

తస్య దేవస్య నామ్నాం హి పారం గంతుంహికః క్షమః
తథాఽపి చాభిధానాని వేంకటేశస్య కానిచిత్॥ 6

బ్రహ్మగీతాని పుణ్యాని తాని వక్ష్యామి సువ్రత
యదుచ్చారణమాత్రేణ విముక్తాఘః పరం వ్రజేత్॥ 7

వేంకటేశస్య నామ్నాం హి సహస్రస్య ఋషి ర్విధిః
ఛందోఽనుష్టుప్తథా దేవ శ్రీవత్సాంకో రమాపతిః॥ 8

బీజరూప స్తంథోంకారో హ్రీం క్లీం శక్తి శ్చ కీలకం
ఓం నమో వేంకటేశాయేత్యాదిర్మంత్రోఽత్ర కథ్యతే॥ 9

బ్రహ్మాండగర్భః కవచ మస్త్రం చక్ర గదాధరః
వినియోగోఽభీష్టసిద్ధౌ హృదయం సామగాయనః॥ 10

## ధ్యానమ్

భాస్వచ్చంద్రమసౌ యదీయ నయనే భార్యా యదీయా రమా
యస్మాద్విశ్వస్సృ డప్యభూ ద్యమికులం యద్ధ్యానయుక్తం సదా
నాథోయఃసృజతాంనగేంద్రదుహితుర్నాథోఽపియద్భక్తిమాన్
తాతో యో మదనస్య యో దురితహా తం వేంకటేశం భజే॥ 11

ఊర్ధ్వౌ హస్తౌ యదీయౌ సురరిపు దళనే బిభ్రతౌ శంఖచక్రే
సేవ్యా వంఘ్రీ స్వకీయా వభి దధ దధరో దక్షిణో యస్యపాణిః
తావన్మాత్రంభవాబ్ధింగమయతిభజతా మూరుగోవామపాణిః
శ్రీవత్సాంక శ్చ లక్ష్మీ ర్యదురసి లసతే తం భజే వేంకటేశమ్॥ 12

***ఇతి ధ్యాయేత్వేంకటేశో విరూపాక్ష ఇత్యారభ్య జపే త్క్రమాత్***

# అథ శ్రీవేంకటేశ్వర సహస్రనామ స్తోత్ర ప్రారంభః

*(బ్రాకెట్లోని అంకె ఆ శ్లోకములో గల నామముల సంఖ్యను తెలుపును)*

శ్రీవేంకటేశో విరూపాక్షో విశ్వేశో విశ్వభావనః
విశ్వస్సృ డ్విశ్వసంహర్తా విశ్వప్రాణో విరాడ్వపుః॥ 1(8)

శేషాద్రినిలయో ఽశేషభక్త దుఃఖప్రణాశనః
శేషస్తుత్య శ్శేషశాయీ విశేషజ్ఞో విభు స్స్వభూః॥ 2(7)

విష్ణుర్జిష్ణు శ్చ వర్ధిష్ణు రుత్సహిష్ణు స్సహిష్ణుకః
భ్రాజిష్ణు శ్చ గ్రసిష్ణు శ్చ వర్తిష్ణు శ్చ భరిష్ణుకః॥ 3(9)

కాలయంతా కాలగోప్తా కాలః కాలాంతకో ఽఖిలః
కాలగమ్యః కాలకంఠవంద్యః కాలకాలేశ్వరః॥ 4(8)

శంభు స్స్వయంభూ రంభోజనాభి స్తంభితవారిధిః
అంభోధినందినీజాని శ్శోణాంభోజపదప్రభః॥ 5(6)

కంబుగ్రీవ శ్శంబరారిరూప శ్శంబరజేక్షణః
బింబాధరో బింబరూపీ ప్రతిబింబక్రియాతిగః॥ 6(6)

# సేవాకాలంలోని శ్లోకాలకు భావం

**1. శ్రీశైలేశ దయాపాత్రం.......**

"తిరుమలై ఆళ్వాన్"గా పేరుగాంచిన శ్రీశైలనాథులు అనే తమ గురువు గారి అనుగ్రహానికి పాత్రుడైనవాడు, అపార భక్తి, జ్ఞాన, గుణసంపన్నుడు, రామానుజుల వారియందు అమితప్రేమ కలిగిన వాడు, యతీంద్ర ప్రవణుడు అని పేరొందినవాడు అయిన శ్రీ మణవాళ మామునులకు నమస్క రిస్తున్నాను.....

నమ్మాళ్వార్లు పాడిన తిరువాయ్‌మొజ్షికి ఏర్పడిన వ్యాఖ్యానానికి "భగవద్విష యము" అని పేరు. శ్రీరంగనాథుని సన్నిధిలో ఏడాది పాటు ఈ భగవద్విషయంపై మణవాళ మహామునులు చేసిన ప్రవచనాలకు మెచ్చి శ్రీరంగనాథుడే స్వయంగా పై పల్కులు పల్కి వేదాలకు 'ఓం'కారము వలె దివ్య ప్రబంధాలకు ముందు నా ఈ పల్కులు చదివిన నాకు ప్రీతియని పైవిధంగా ఆనతిచ్చారు. అదియే మనకు శిరోధార్యము.

**2. లక్ష్మీనాథ సమారంభాం......**

ప్రథమ ఆచార స్వరూపులైన శ్రీమన్నారాయణునికి తొలి ప్రణామములు సమర్పిస్తూ, తదుపరి శ్రీమన్నాథమునులు, శ్రీయామునా చార్యుల వారికి, ఆ తరువాత మదీయ ఆచార్యులవరకును గల గురు పరంపరకు ప్రణామములు సమర్పించు చున్నాను.

**3. యో నిత్యమచ్యుత...**

విషయవాంఛలను విషంలా విసర్జించి, భోగభాగ్యాలను గడ్డిపోచలా తృణీకరించి, శ్రీరంగపతి పాదపద్మములే పెను సంపదగా యెంచి నిత్యమూ ఆ పాదద్వయమును ఆశ్రయించుకుని ఉండే మదీయ గురుదేవులు, అనంత దయాసాగరులు అయిన శ్రీమద్రామానుజుల వారి దివ్య పాదారవిందములే నాకు రక్షయని భావించి శరణు వేడుకుంటున్నాను.

**4. మాతా, పితా...**

నమ్మాళ్వారుల యొక్క దివ్య పాదపద్మములే మనకు, మన వంశీయులందరికి

కూడ తల్లి, తండ్రి, సోదరసోదరీమణులు మరియు సిరిసంపదలు. వకుళాభరణులుగా పేరుగాంచిన నమ్మాళ్వారుల దివ్య పాదపద్మములకు శిరస్సు వంచి నమస్కరిస్తున్నాను.

**5. భూతం, సరశ్చ....**

భూతయోగి (పూదత్తాళ్వార్), సరోయోగి (పొయ్గై ఆళ్వార్), మహాయోగి (పేయ్ ఆళ్వార్), భట్టనాథులు (పెరియాళ్వార్ లేదా విష్ణుచిత్తులు), భక్తిసారులు(తిరుమొజిశై ఆళ్వార్), కులశేఖరులు (కులశేఖర ఆళ్వార్), యోగివాహనుడు (తిరుప్పాణ్ ఆళ్వార్), భక్తాంఘ్రిరేణు (తొండరడిప్పొడి ఆళ్వార్, విప్రనారాయణ), పరకాలుడు (తిరుమంగై ఆళ్వార్), యతీంద్రమిత్రులు (రామానుజులు), పరాంకుశులు (నమ్మాళ్వార్) అనబడే ఆళ్వారులందరికీ నిత్యమూ నమస్సులు.

**6. గురుముఖ మనధీత్య...**

ఏ గురువు వద్దా కూడా నేరుగా వేదవిద్య అభ్యసించక పోయినా భగవంతుని ఆజ్ఞానుగ్రహములతో పాండ్యరాజైన వల్లభుని కొలువులో వేదసారమైన పరమాత్మతత్వ మును, అందరికి ఆమోదయోగ్యముగా నిరూపించి, ప్రభువుచే ప్రకటింపబడిన విద్యాశుల్కపు సన్మానం పొందిన సాక్షాత్తు శ్రీరంగనాథుని మామగారు, వేదవేద్యుడు, బ్రాహ్మణోత్తముడు అయిన పెరియాళ్వారు (విష్ణుచిత్తులు) నకు నమస్కరిస్తున్నాను.

## తిరుపళ్ళి యెజ్బుచ్చి తనియన్‌ల భావం

తిరు = పవిత్రమైన, పళ్ళి = పాన్పు, యెజ్బుచ్చి = మేలుకొలుపు, తిరుపళ్ళి యెజ్బుచ్చి = పవిత్రమైన పాన్పు నుండి మేలుకొలుపు.

**1. తమేమ మత్వా....**

వేంచేసిన ఆ శ్రీరంగనాథుని కేవలం అర్చామూర్తిగా భావింపక సాక్షాత్ శ్రీమన్నారయణుడే యని తలచి సుప్రభాత పాశుర మాలికలను (తిరుపళ్ళి యెజ్బుచ్చి) ఆనతిచ్చి, తనను తాను భక్తుల పాదధూళి రేణువుగా భావించుకునే పరమ భాగవతోత్తముడైన తొండరడిప్పొడి ఆళ్వారును త్రికరణశుద్ధిగా స్తుతించుచున్నాను.

**End of Preview.**

**Rest of the book can be read @**

**http://kinige.com/book/Goda+Devi+Dhanurmasa+Vrata+Pasuramala**

* * *